మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 29 మే 2024


# జూన్ 7 వరకు ప్రజావాణి ఉండదు : కలెక్టర్



**నారాయణ పేట టౌన్, మేజర్ న్యూస్:** జూన్ 2 వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు, అలాగే జూన్ 4వ తారీఖున పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం అధికారులు, సిబ్బంది మహబూబ్ నగర్ లో స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉన్నందున జూన్ 7 వ తేదీ వరకు ప్రజావాణీ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఎవరు కూడా సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని ఆయన సూచించారు. ఇట్టి విషయాన్ని గమనించాలని, ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ కోరారు. ఎన్నికల లెక్కింపు పూర్తయ్యాక ప్రజలు సమస్యలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించుకోవచ్చని ఆయన తెలిపారు.

## కౌంటింగ్ నిర్వహణకు

# పటిష్ట భద్రతఏర్పాట్లు

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, వికాస్ రాజ్. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ జరగబోయే సాధారణ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్ల పై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్, కుమార్ దీపక్, సీతరామారావు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ,నోడల్ అధికారులు వీడియో సమావేశంలో పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ లోక్ సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కు కౌంటింగ్‌కి తీసుకొన్న చర్యల ను గురించి వివరించినారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ జూన్ 4న జరుగు ఓట్ల లెక్కింపును ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పగడ్బందీగా నిర్వహిస్తున్నాము అని తెలిపినారు. నాగర్ కర్నూల్ లోకసభ నియోజకవర్గపరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, అలంపూర్, గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవిఎమ్ యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లో పలువురు అభ్యర్థుల సమక్షంలో సీల్ వేసి పటిష్ట భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని, కౌంటింగ్‌ను పారదర్శకంగా, సీసీటీవీ కెమెరాలు,కేంద్ర బలగాలు పహారాల ముందు కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం..

# ఫీజుల వసూలు

- పాఠశాలలోనే యూనిఫామ్‌లు, పుస్తకాల విక్రయం
- విద్యా హక్కు చట్టానికి తూట్లు
- లబోదిబోమంటున్న తల్లిదండ్రులు
- ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు
- ఏక్కడ కనిపించని ఎన్‌సిఇఆర్‌టి నిబంధనలు



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం సాగుతుంది. ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోతున్నది. ఫక్తు వ్యాపార ధోరణితో యాజమాన్యాలు వ్యవహరిస్తుండడంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందనిద్రాక్షగా మారుతున్నది. ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం అడ్డగోలుగా ఫీజుల వసూలు చేస్తున్నారు. పాఠశాలలోనే యూనిఫామ్‌లు, పుస్తకాల విక్రయం విద్యా హక్కు చట్టానికి తూట్లు పెడుతున్నారు.లబోదిబోమంటున్న తల్లిదండ్రులు ఉదాసీన వైఖరిలో విద్యాశాఖాధికారులు ఎంతో కష్టపడి సంపాదించినదంతా పిల్లల చదువుకే ఖర్చవుతుండడంతో పేద, మధ్యతరగతి వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తున్నది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదివించాలంటేనే జంకుతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టారీతిన ఫీజులను వసూళ్లు చేస్తున్నాయి. తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చదివించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. పాఠశాల, కళాశాలల్లో ఫీజులకుతోడు యూనిఫాంలు, పుస్తకాలు, నోట్‌బుక్‌లు, బస్సు ఫీజులంటూ వసూలు చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంటే చాలు తల్లిదండ్రులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. కొంతమంది వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి పిల్లలను చదివిస్తూ అప్పుల పాలవుతున్నారు. ఫీజులతో పాటు పుస్తకాల రేట్ల పెంపు గతేడాది కన్నా ఈ విద్యా సంవత్సరం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు 10 నుంచి 30 శాతం వరకు ఫీజులను పెంచాయి. దీనికితోడు పుస్తకాలు,

మిగతా 2లో

# కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు సకల ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ కట్టు దిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జూన్ 4న ఉదయం 8:00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవిఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ నిర్వహించే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తీసుకొని వెళ్లడానికి వీలులేదని అన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జి గా నియమించాలని అన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రామ్ చందర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి

### - ఆసుపత్రిలో మృతుల బంధువులను పరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్ న్యూస్ :** ముగ్గురు యువకులు వృత్తి రీత్యా ఫోటోగ్రాఫర్లు మంగళవారం ఓ శుభకార్యం కవర్ చేసి.. గ్యాప్‌లో మఖ్తల్ వచ్చి తిరిగి కాచ్‌వార్ వెళ్తుండగా రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు ముగ్గురు యువకులను కబళించింది. వివరాల్లోకి వెళితే...

మిగతా 2లో

# ఫీజుల వసూలు

(మొదటి పేజీ తరువాయి)

నోటు పుస్తకాల రేట్లు 20 శాతం పెరగడం తల్లిదండ్రులకు అదనపు భారంగా మారింది. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్ల కోసం డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించడంలో విఫలమవుతున్నారు. ప్రతి ఏడాది ప్రైవేట్ విద్యాసంస్థలు యథేచ్ఛగా దోపిడీకి పాల్పడుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. జిల్లా కేంద్రంలోని డిఇఓ అనుమతి లేకుండా కుర్వగేరి లో ఒక కార్పొరేట్ పాఠశాల నిర్వాహకులు ఏలాంటి వసతులు లేకున్నా విద్యా హక్కు చట్టం తుంగలో తొక్కి చిన్న పిల్లల మెదడు పై ఒత్తిడీ తెస్తూ కొత్త విధానం చదువులు అంటూ పిల్లలను మానసికంగా వారి జీవితాలతో చెలగాటం ఆడుతు బిల్డింగ్ రెండవ అంతస్తులో విద్యాబ్యాసం నిర్వహిస్తున్నారు. ప్రవేటు విద్య సంస్థ లో ఒకటి రెండు ర్యాంక్‌లు వస్తేనే జిల్లా వ్యాప్తంగా మార్మోగేలా ప్రచారం చేయడం గమనార్హం. ఫెయిల్ అయిన వారి గురించి మాత్రం ఎక్కడా ప్రస్తావించడంలేదు. అసలు ఆ కళాశాలలో ఎంతమంది చదువుతున్నారో తెలియని పరిస్థితి. చదువు చెప్పే అధ్యాపకులకు అర్హత ఉందోలేదో కూడా ఎవరికీ తెలియదు. వసతుల పేరిట దోపిడీ ఈ విద్యా సంవత్సరం జిల్లాలో కొత్తగా కళాశాలలు, పాఠశాలలు పుట్టుకువచ్చాయి. అర్హత లేని వారు విద్యా సంస్థలను నడుపుతూ.. నయా దోపిడీకి శ్రీకారం చుడుతున్నారు. తమ వద్ద కొన్ని ప్రత్యేకమైన వసతులు, తరగతులు ఉంటాయని చెబుతూ తల్లిదండ్రుల నుంచి యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్నారు. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు తప్పని పరిస్థితిలో ఫీజులను చెల్లిస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి తమ పిల్లలను చదివించలేని పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలు ఇక్కడే స్థానికంగా ప్రైవేట్ స్కూళ్లలో చదివిస్తున్నారు. ఇదే అదనుగా భావిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజులను పెంచేసి దోపిడీకి పాల్పడుతున్నాయి. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ తరగతుల ఫీజులే రూ.10 నుండి 30 వేల వరకు ఉన్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి తోడు నోట్ పుస్తకాలు, డ్రెస్సులు, బస్సు ఫీజులతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారు. పాఠశాలల్లోనే పుస్తకాల విక్రయాలు ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, నోట్‌పుస్తకాలు అమ్మవద్దని స్పష్టమైన నిబంధనలు ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారు. అడ్మిషన్ తీసుకోగానే తమ పాఠశాలలోనే పుస్తకాలు, డ్రెస్‌లను విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. హెూల్‌సేల్ రేట్లకు పుస్తకాలు, నోట్‌పుస్తకాలను కొనుగోలు చేస్తున్న పాఠశాలలు వాటిని ఎమ్మార్పీకి విక్రయిస్తున్నారు. గత విద్యాసంవత్సరం ఒక్కో తరగతికి రూ. 3 వేల నుంచి 4 వేలు ఉన్న పుస్తకాల ధరలు ఈ విద్యాసంవత్సరం రూ. 6వేల నుంచి రూ.7 వేల వరకు పెరిగాయి. ఫీజుల నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఎక్కడా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. నోటీసు బోర్డులపై పాఠశాల ఫీజుతో పాటు పరీక్ష ఫీజును ప్రదర్శించాల్సి ఉన్నా అది అమలుకావడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉత్తర్వులు, ఆదేశాలను విద్యాహక్కు చట్టాన్ని ప్రైవేట్ పాఠశాలలు అమలుచేసేలా ఎన్ సి ఇఆర్ టి నిబంధనల ప్రకారం స్కూలు నడిపించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకుల మృతి

(మొదటి పేజీ తరువాయి)







మఖ్తల్ పట్టణానికి చెందిన రఘు చారి (30) , వెంకటేష్ (25) ఫోటో గ్రాఫర్లు, మహేష్ (25) కూడా అదే వృత్తిలో నేర్చుకుంటున్నాడు. కాచ్ వార్ గ్రామంలో శుభ కార్యం కవర్ చేసి, విరామం దొరకగా మఖ్తల్ వచ్చి తిరిగి కాచ్ వార్ వెళ్తుండగా...



దండు మూల దాటిన తర్వాత కర్నాటక బస్సు నెంబర్ %ఖూ 29 ఫీ% 1546 ను ఢీ కొట్టడంతో రఘు, వెంకటేష్ అక్కడే ప్రాణాలు కోల్పోయారు. మహేష్ ను చికిత్స కోసం పాలమూరు, అక్కడి నుంచి హైదరాబాద్ తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. రఘుకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉండగా... వెంకటేష్, మహేష్‌లకు ఇంకా వివాహం కాలేదు. ఒకేసారి ముగ్గురుయువకులు ప్రాణాలు కోల్పోవడంతో.. మఖ్తల్ పట్టణంలో పలువురు సంతాపం తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వెంటనే ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. మృతుల బంధువులకు సంతాపం తెలిపి.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇటు ప్రమాదానికి కారణమైన బస్సును స్టేషన్ కు తరలించి, ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# పంట సాగులో విత్తన ఎంపిక చాలా కీలకమైంది

### - విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి : ఏవో





**గోపాలపేట మేజర్ న్యూస్ :** విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని పంట సాగులో విత్తన ఎంపిక చాలా కీలకమైందని మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ రైతులకు సూచించారు గోపాల్పేట రేవల్లి మండలాల్లో రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా కేశంపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ విత్తనాన్ని వ్యవసాయ శాఖ అనుమతి పొందిన అధికృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలి తప్పనిసరిగా రసీదు పొందాలని విత్తన సంచలపై లేబుల్ నిర్ధారణ పట్టిక బ్యాచ్ లాట్ సంఖ్యలు, ధర విత్తనం గడువు తేదీ కంపెనీ హాలో గ్రాము లు ఉన్నాయో లేదో గమనించాలని విత్తన ప్యాకెట్స్ పంట రకం యొక్క సమాచారం నాణ్యత ప్రమాణాలు సరిచూసుకోవాలని విత్తన సంచి సీలు సరిగా ఉందో లేదో గమనించాలని మీరు కొనే విత్తనాలకి సంబంధించి బిల్లు (రసీదు) తీసుకోవాలని గ్రామంలో కానీ మండలంలో గాని జిల్లాలో కానీ ఆదీకృత లైసెన్స్ విత్తన డీలర్ దగ్గర మాత్రమే తీసుకోవాలని పంట యొక్క దిగుబడి వచ్చేవరకు వంటకాలు రసీదు రైతు దగ్గరనే భద్రపరచుకోవాలని సూచించారు విత్తన ప్యాకెట్టు మీద తయారైన తేదీ కాలం మూసిన తేదీ చూసుకోవాలి ధరల్లో తేడా ఉంటే వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని పక్క జిల్లా నుండి పక్క రాష్ట్రం నుండి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు న్యూస్ విత్తనాలు అమ్మినచో వ్యవసాయ శాఖకు తెలియపరచాలని కోరారు అదే విధంగా జీలుగా విత్తనాలు సాగు వాటి లాభాల గురించి రైతులకు పలు సూచనలు చేశారు మండలంలోని గ్రామాల్లో ఏ ఈ ఓ లు రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నాగరాజు పవన్ కళ్యాణ్ వెంకటేష్ లోకేశ్వరి పవన్ కుమార్ తదితరులున్నారు.

## వర్ధమాన దేశాలపై అమెరికా పెత్తనం నశించాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ




**పాలమూరు మేజర్ న్యూస్ :** వర్ధమాన దేశాలపై అమెరికా పెత్తనం నశించాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం రోజు సిఐటియు జిల్లా కార్యాలయం జరిగిన సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా వర్ధమాన రాజకీయాలు అంశం పై ఆయన మాట్లాడారు. అమెరికా సాగిస్తున్న ధమనకాండ, పెత్తనము, ఆంక్షలు, యుద్ధాలను తక్షణమే ఆపాలని సామ్రాజ్యవాద దేశాలను డిమాండ్ చేశారు. పాలస్తీనా పైన ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం అమెరికా ప్రోత్సాహంతోనే జరుగుతుందని ఆరోపించారు. 1942లోనే పాలస్తీనా, ఇజ్రాయిల్ భూభాగాలను గుర్తించారని వివరించారు.ప్రపంచంలో ఉన్న యూదులందరిని తెచ్చి పాలస్తీనా భూభాగాల్లో నివాసాలు ఏర్పాటు చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటివరకు సుమారు ఎనిమిది లక్షల పాలస్తీనా ప్రజలు ప్రాణభిక్షతో వలస వెళ్లారని,35 వేల మంది చంపబడ్డారని, మహిళలు చిన్నపిల్లలే అత్యధికంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అమెరికా యుద్ధకాంక్షను వ్యతిరేకిస్తూ సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ శాంతి వర్ధిల్లాలంటూ మేధావి వర్గం, యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమాలు చేపడితే సామ్రాజ్యవాద పోలీసులు లాటి చార్జీలు నిర్వహించడం దుర్మార్గమన్నారు. 143 దేశాలు పాలస్తీనాకు మద్దతు పలికారని తెలిపారు. అమెరికా, బ్రిటన్, జర్మనీ ,జపాన్ సామ్రాజ్యవాదా దేశాల అడుగులకు మడుగులొత్తే విధంగా మోడీ ప్రభుత్వ వ్యవహార ఉందని విమర్శించారు. రష్యా ఉక్రేన్ యుద్ధం కూడా అమెరికా ప్రోత్సాహంతోనే జరుగుతుందన్నారు. నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విధానం వల్ల శ్రీలంక ,పాకిస్తాన్, బంగ్లాదేశ్ ,నేపాల్ వంటి సరిహద్దు దేశాల్లో సత్సంబంధాలు లేకుండా పోతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ కురుమూర్తి అధ్యక్షతన జరిగిన తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రాములు, వి పద్మ ,చంద్రకాంత్, మోహన్ ,రాజ్ కుమార్ ,జగన్, వేణుగోపాల్,అనురాధ ,లక్ష్మీదేవి గౌసియా సిపిఎం పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగకి బోనమెత్తిన బంగ్ల స్వాతి లక్ష్మికాంత్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేవిదంగా మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న బొడ్రాయి పండుగ ఉత్సవాలల్లో తెలుగు సాంప్రదాయం ప్రకారంగా మూడవ రోజు జరిగే బోనాల పండుగలో భాగంగా నర్వ మాజీ సర్పంచ్, నర్వ ప్రస్తుత పిఎసిఎస్ డైరెక్టర్ బంగ్ల స్వాతిలక్ష్మికాంత్ రెడ్డి మిడ్జిల్ గ్రామ ఆడపడుచుగా, మిడ్జిల్ గ్రామంలో ఇంటి ఆడపడుచులు సాంప్రదాయ ప్రకారంగా జరుపుకొనే బోనాల పండుగలో భాగంగా ఉత్సవాల్లో పాల్గొన్న బంగ్ల స్వాతి లక్ష్మికాంత్ రెడ్డి బొనమెత్తి, బొడ్రాయి చుట్టూ తిరిగి గ్రామ నడి బొడ్డున వున్న ఈదమ్మ అమ్మవారి గుడి దగ్గరకు వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి, గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో తుల తూగాలని, సకాలంలో వర్షాలు పడి రైతులకి మంచి పంటలు పండాలని, పశు పక్షాదులు, జీవజాలం సంతోషంగా ఉండాలని ఆ శ్కక్తి స్వరూపిణి అయినటువంటి జగన్మాతకు బోనాలు సమర్పించి మొక్కులు కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి,మిడ్జిల్ పిఏసిఎస్ చైర్మన్ కూచూర్ శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిజినపల్లిలో తీవ్ర విషాదం : నీటి సంపులో పడి ఇద్దరి చిన్నారులు మృతి





**బిజినపల్లి, మేజర్‌న్యూస్:** బిజినపల్లి మండల కేంద్రంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. చేతులు కడుక్కోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన మంగళవారం బిజినపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బిజినపల్లి మండల కేంద్రంలో దర్గా మహబూబ్ అలీ చిస్తీ దర్గా వద్ద కందూరు చేయడానికి వెళ్లి భోజనాలు ముగించుకొని పక్కనే వ్యవసాయ పొలంలో నీటి సంపు లో చేతులు కడుక్కోవడానికి ముగ్గురు అన్నదమ్ముల పిల్లలు వెళ్లగా అదుపుతప్పి ముగ్గురు సంపు లో పడ్డారు. అందులో ఫురా?న్, (12)మొహ్మద్ (10) ఇద్దరు మృతి చెందారు. నీటి గుంతలో పడడంతో కొంత సమయానికి గమనించిన తల్లిదండ్రులు ముగ్గురిలో ఒకరిని కాపాడారు. వీరి స్వగ్రామం బిజినపల్లి కాగా చాలా ఏళ్ల క్రితం జడ్చర్లలో స్థిరపడ్డారు. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## ఫామ్ ఫండ్‌లో పడి ఇద్దరు బాలురు మృతి : జడ్చర్లలో విషాదం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల కేంద్రానికి చెందిన ఇద్దరు చిన్నారులు నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని ఒక వ్యవసాయ పొలం వద్ద గల ఫామ్ ఫండ్ (నీటి గుంతలో) పడి మృతి చెందారు. జడ్చర్లకు చెందిన రియల్ వ్యాపారి మతిన్ తన కుటుంబంతో మంగళవారం బిజినేపల్లి మండల పరిధిలోని ఈద్గా వద్దకు వెళ్లినట్టు సమాచారం. ఈ క్రమంలో ఆ సమీపంలో ఉన్న నీటి గుంట వద్దకు ముగ్గురు చిన్నారులు ఈత కొట్టేందుకు ప్రయత్నించారు. వారికి ఈత రాకపోవడంతో ఇద్దరు చిన్నారులు నీట మునిగి అక్కడికక్కడే మృతి చెందారు. మరొక బాలుడిని కాపాడినట్లు సమాచారం. మృతదేహాలను నాగర్ కర్నూలు జనరల్ ఆస్పత్రికి తరలించారు. మృతులలో మొహమ్మద్ మతిన్ కుమారుడు, అతని అన్న అజ్మత్ కుమారుడు ఉండడంతో జడ్చర్లలో విషాద ఛాయాలు చోటు చేసుకున్నాయి.

## గుడిబండలో యువకులకు క్రికెట్ కిట్టు పంపిణీ



**అడ్డాకుల మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మంగళవారం గుడిబండ గ్రామ యువకులకు బిజెపి నాయకులు గుడిబండ రవి క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలతో పాటు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని బిజెపి నాయకులు గుడిబండ రవి అన్నారు క్రీడలు ఆడటం వలన చెడు అలవాట్లకు దూరంగా ఉంటారన్నారు ఆర్ శ్రీనివాసులు బైండ్ల నరసింహ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## పార్టీ భీమా చెక్కు పంపిణీ



**పానగల్ (మేజర్‌న్యూస్):** మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన జలకంటి శాంతమ్మ కు బిఆర్ఎస్ పార్టీ నుంచి మంజూరైన రూ. 2లక్షల భీమా చెక్కును మంగళవారం ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి మాజీ రైతు బంధు అధ్యక్షుడు వెంకటయ్య నాయుడుతో కలిసి లబ్ధిదారురాలికి అందజేశారు. చిక్కేపల్లి గ్రామానికి చెందిన జిలకంటి ఆంజనేయులు గత 4నెలల క్రితం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు, కాగా మృతుడికి బిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉండటంతో సభ్యత్వం ద్వారా పొందిన నుంచి రూ. 2లక్షలు నామిని మృతుడి భార్య శాంతమ్మకు మంజూరు కావడం జరిగిందని ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి తెలిపారు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా కల్పించారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముంతా బాలస్వామి యాదవ్, నాయకులు ఖాదర్, వెంకట్ రాములు, టైగర్ రాములు, బిచ్చాలు, ధర్మారెడ్డి, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా 9016 రూపాయలు, 45 లీటర్ల మంచి నూనె వితరణ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో బొడ్రాయి పెద్దమ్మ, కోట మైసమ్మ, కర్రెమ్మ, దేవతల వార్షికోత్సవంలో భాగంగా బోనాల పండుగ సందర్భంగా కౌకుంట్ల మండలానికి చెందిన ఏసమోని రాములు 9016 రూపాయలు, 45 లీటర్ల మంచి నూనె పెద్దల సమక్షంలో పెద్దమ్మ తల్లి దేవాలయం దగ్గర వితరణ చేశారు. ఈ సందర్భంగా ఏసమోని రాములుకి గ్రామ పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహానటుడు ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల ఎన్టీఆర్ అభిమాన సంఘం, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ చౌరస్తాలో మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) 101వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. కౌన్సిలర్ సుంకసారి రమేష్, వెంకటయ్య మేస్త్రి, పరమటయ్య, వెంకటరమణ మేస్త్రి, నరేందర్, కృష్ణ, జావీద్, శేఖర్, కేశవులు, మధు, కుమార్, శ్రీకాంత్, వినయ్, కృష్ణయ్య, శేఖర్, అభిమానులు పాల్గొన్నారు.

# కుల గణన అనంతరం జనాభా దామాస ప్రకారం రిజర్వేషన్ల అమలతో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలి

### - బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్పి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి శ్రీశైలం డిమాండ్




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం కుల గణన అనంతరం బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ల అమలుతో ఎన్నికలు నిర్వహించాలని బహుజన లెఫ్ట్‌పార్టీ బిఎల్పి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు వెలిమినేటి శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలోని వారి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ ఎంబీసీలకు వర్గీకరణతో కూడిన బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్పి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదని వెల్లడించారు. బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు అమలుతో ఎన్నికలు నిర్వహించాలని, డిమాండ్ చేయని రాజకీయ పార్టీలు బీసీ ద్రోహులే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విజయం సాధిస్తే కోలా జనగణన నిర్వహించి స్థానిక సంస్థలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుతో స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీ మేరకు వెంటనే కుల జనగణన నిర్వహించిన అనంతరం జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు బిసి రిజర్వేషన్ అమలుతో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని శ్రీశైలం డిమాండ్ చేశారు, గతంలో స్థానిక సంస్థలకు బిసి రిజర్వేషన్ 33% ఉంటే టిఆర్ఎస్ ప్రభుత్వం 25 శాతానికి తగ్గించి 18% బీసీ కులాల రిజర్వేషన్ అమలు చేసి రాజకీయంగా బీసీ కులాలకు తీరని ద్రోహం చేసిందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలో బీసీ కులాల సంఘాలు కుల జనగణన అనంతరం జనాభా దామాషా ప్రకారం పిసి రిజర్వేషన్ అమలుతో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు, బీసీ రిజర్వేషన్ పై కలిసి వచ్చే సంఘాలు రాజకీయ పార్టీలతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎం గౌడ్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు పంబలి బాలస్వామి, బిఎల్ఎఫ్ నాయకులు అనిల్, మహేష్ ,రుద్రం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఫోన్ టాంపింగ్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాశన్న యాదవ్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో సీఎంగా వ్యవహరించినటువంటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరియు మాజి మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఫోన్ టాంపింగులకు పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆరోపించారు మంగళవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %డ% అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ని ఫోన్ ట్యాప్ చేసి అచ్చంపేట నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి 2023 నవంబర్లో జరిగినటువంటి ఎన్నికలలో డాక్టర్ వంశీకృష్ణ యొక్క అడుగులను గుర్తిస్తూ వారు ఎవరెవరిని కలుస్తున్నారో వారందరినీ ముందే హెచ్చరిస్తూ మాజి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వారి కదలికలను ముందే గుర్తిస్తూ వారి యొక్క అనుచరులను కలుస్తున్నారు. అన్న పక్కా సమాచారంతో వారందరినీ కూడా ముందే కలిసి కోట్ల సంచులు గుమ్మరిస్తూ బాండ్ పేపర్లు రాయించుకుంటూ ప్రజలను కౌన్సిలర్లను, నాయకులను, మండల స్థాయి నాయకులను, గ్రామస్థాయి నాయకులను, ప్రలోభాలకు గురి చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను టాంపింగ్ చేస్తూ బెదిరించినప్పటికి అచ్చంపేట నియోజవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఓడించడం జరిగింది. వాట్సాప్ ట్విట్టర్ ఇంస్టాగ్రామ్ ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడి లను సృష్టించి డాక్టర్ వంశీకృష్ణ నైతికతను దెబ్బతీసే విధంగా వాళ్ళు ఆనాడు వ్యవహరించడం జరిగిందని. అచ్చంపేట నియోజవర్గంలో ఆనాడు ఎన్నికలలో వారు ఎవరిని కలుస్తున్నారో పక్క సమాచారంతో వాళ్లు ముందస్తుగా వారి ఫోన్లన్నీ టాంపింగ్ చేసిన వారు మా అన్జీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, హరీష్ రావు, కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఈ ఫోన్ ట్యాంపింగ్ వ్యాహారంలో ఎవరైతే కీలక పాత్రధారులు సూత్రధారులు ఉన్నారో వాళ్ళందర్నీ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి వారికి కఠినంగా శిక్షలు పడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నారు

# గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడు మృతి - నివాళులర్పించిన మంత్రి జూపల్లి



**పానగల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మల్లాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాజా మాజీ సర్పంచ్ సిహెచ్ జయకళ భర్త మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరుడు సిహెచ్ రామస్వామి సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. నిరంతరం గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన రామస్వామి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. మంగళవారం గ్రామంలోని వైకుంఠధామంలో రామ స్వామి అంత్యక్రియలు జరిపారు. వందలాదిమంది గ్రామస్తులతోపాటు పానగల్ మండలం కొల్లాపూర్ నియోజక వర్గంలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ తో పాటు ఇతర పార్టీల నాయకులు దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున మల్లాయిపల్లి గ్రామానికి చేరుకొని రామస్వామి మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఎస్వీకే మండల కోఆర్డినేటర్ గా మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలలో రామస్వామి భాగస్వాములయ్యారని పలువురు గుర్తు చేసుకున్నారు.

***రామస్వామి మృతదేహానికి నివాళులర్పించిన మంత్రి జూపల్లి ..***

మల్లాయి పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ భర్త రామస్వామి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ వాటన్నింటిని పక్కనపెట్టి తన ప్రధాన అనుచరుడిని కడసారి చూసుకునేందుకు మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్ నుంచి హుటాహుటిన మల్లాయి పల్లి గ్రామానికి చేరుకున్నారు. రామస్వామి మృతదేహానికి పూలమాలవేసి ఘన వాళ్ళు అర్పించారు. అనంతరం మంత్రి జూపల్లి రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామస్వామి కూతురుకు ఉద్యోగ అవకాశం కల్పిస్తానని, కుమారుడి విద్య కోసం తాను అండగా ఉండాలని రామస్వామి కుటుంబానికి భరోసా కల్పించారు. రామస్వామి మృతి దేహానికి నివాళులు అర్పించిన వారిలో మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ మోడల తిరుపతయ్య సాగర్, మండల కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ సాగర్ పుల్లారావు జయరాములు సాగర్ కేతేపల్లి విష్ణు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ సర్పంచులు దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

## గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఆనంద్

### - సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో డీసీఆర్‌బి విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ఆదివారం గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ మృతదేహంపై జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళవారం పట్టణంలో పాత బజార్ పోచమ్మ గుడి దగ్గర మృతుని నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆనంద్ అంత్యక్రియల నిమిత్తం జిల్లా ఎస్పీ రూ.20వేలు నగదును అందజేశారు. పోలీసు సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఆమె తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ సతీమణి రత్నమాలను ఎస్పీ ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని ఆమె కోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమె అన్నారు. జిల్లాఎస్పీ వెంట డిఎస్పి వెంకటేశ్వరరావు, డీసీఆర్‌బి డిఎస్పి కృష్ణ కిషోర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళలు అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలి -ఏఎస్ఐ శ్రీ దేవి




**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ లో షీ టీం పోలీసులు ప్రయాణికులకు, మహిళలకు  షీ టీం గురించి, సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అపరిచిత వ్యక్తుల నుండి అప్రమత్తంగా ఉండాలని పలుసామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు బస్సులలో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రస్తుతం బస్సులలో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల చాలా దొంగతనాలు జరుగుతున్నాయని, పిక్ ప్యాకెటింగ్, చైన్ స్నాచింగ్ మొదలగు దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని తమ విలువైన బంగారు వస్తువులు, బ్యాగులు, పర్సులుజాగ్రత్తగా ఉంచుకోవాలని కొత్తగా పరిచయమైన వ్యక్తులు ఎలాంటి తినిబండారాలు ఇచ్చిన తీసుకోరాదని వారికి సూచించారు. ఎవరైనా మహిళలను వేధించినట్లయితే జిల్లా షి టీమ్ పోలీసులకు 8712670398కి సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీ దేవి, బాల్ రాజ్, మహిళలు, ప్రయాణికులు, పాల్గొన్నారు.

## లోకుర్తి ఉప విద్యుత్ కేంద్రంలో 3 గంటల పాటు విద్యుత్ అంతరాయం

**దామరగిద్ధ మేజర్‌న్యూస్:** దామరగిద్ద మండలం లోకూర్తి 33/11 కే.వి. ఉపవిద్యుత్ కేంద్రంలో బుధవారం  మరమ్మత్తు పనుల కారణంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ అనిల్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో ఉన్న పిడేంపల్లి, కందేన్పల్లి, ఆశన్ పల్లి, చాకలోన్ పల్లి, ఏల్సన్ పల్లి, గట్ రేడ్ పల్లి, లోకూర్తిలో సలఫరా ఉండదు  విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని  కోరారు

## కౌకుంట్లలో ఘనంగా పెద్దమ్మ బోనాలు









**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో బొడ్రాయి పండుగ సందర్భంగా మంగళవారం ఘనంగా పెద్దమ్మ బోనాల పండుగ నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి బయలుదేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా గ్రామదేవతల ఆలయానికి చేరుకున్నారు. దీంతో ఆ గ్రామంలో పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ దేవునికి మొక్కులు చెల్లిస్తూ, మా కౌకుంట్ల గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు పండాలని దేవతలను కోరుకున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసి, బోనాల పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఎంపిటిసి కిష్టన్న, వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, జెడ్పిటిసి అన్నపూర్ణ శ్రీకాంత్, మరియు నాయకులు ప్రముఖ సామాజికవేత్త కావాలి పవన్ కుమార్ యాదవ్, జాంగిర్, కిరణ్ కుమార్, వై కృష్ణ యాదవ్, శివకుమార్, ఆనంద్ రెడ్డి,కురువ రవి, నీలి ఆంజనేయులు, నరేష్, మహేష్, పాల్గొన్నారు.

## కేసీ తాండ, అవుసలి కుంట గ్రామాల్లో బోనమెత్తిన మహిళలు

### - ఘనంగా ముగిసిన బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు





లింగాల, మేజర్ న్యూస్: గ్రామ దేవతల ఆశీస్సులతో పల్లెలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల పరిధిలోని కొత్తచెరువు తండా, అవుసలికుంట లలో బోనమెత్తిన మహిళలు మంగళవారం పోచమ్మ ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించారు. ఆయా గ్రామాలలో గ్రామ దేవత అయిన బొడ్రాయిని ప్రతిష్టించి ఏడాది గడవడంతో మూడు రోజుల పాటు జరిగిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిసాయి. శక్తి పూజారి బైండ్ల గిరి ఆధ్వర్యంలో పదిమంది శక్తి పూజారుల బృందం బొడ్రాయి, పోచమ్మ, కోట మైసమ్మ ఆలయాల్లో సాంప్రదాయ రీతిలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు తరలిరావడంతో ఆయా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉత్సవాలలో భాగంగా మంగళవారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనం తీశారు. మహిళలు బోనం కుండలను అందంగా అలంకరించుకొని తలపై పెట్టుకుని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. జమటిక నాదులు, డప్పు చప్పుల మధ్య పోతురాజుల విన్యాసాల నడుమ శక్తి పూజారి బండ్ల గిరి ఆధ్వర్యంలో బృందం ప్రదర్శన, ఆటపాటలు ,సాంప్రదాయ నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు ,యువకుల కోలాటాలు, భక్తి గీతాల ఊరేగింపు అందరిని అలరించాయి. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని, గ్రామాల్లో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని పోచం అమ్మవారికి వేడుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవిద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

## తెలంగాణ వైతాళికుడు సురవరం : ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ స్ఫూర్తిని రగిలించిన తేజోమూర్తి గోల్కొండ కవుల సంచిక ముద్రించి తెలంగాణ కవుల ఆత్మ గౌరవాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లిన యోధుడు పత్రికా సంపాదకుడు రచయిత కవి పరిశోధకుడు అనువాదకుడు స్వాతంత్ర సమరయోధుడు న్యాయవాది అనువాదకుడు, తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో  టీజేఏసీ ఆధ్వర్యంలో బహు భాషా కోవిదుడు గోల్కొండ కవుల సంచిక వ్యూహకర్త సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రుల సాంఘిక చరిత్ర హిందువుల పండుగలు హైందవ ధర్మం గ్రంథాలయోద్యమం దాదాపు నలభై గ్రంథాలను రచించిన టువంటి గొప్ప వ్యక్తి, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షుడిగా ఆంధ్రమహాసభ మొదటి అధ్యక్షుడు గా ఉండి గ్రంథాలయోద్యమంలో అలుపెరుగని పోరాటం చేసినటువంటి వ్యక్తి తాను రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు కేంద్ర సాహిత్య అవార్డు అందుకున్న రచయితకవి పండితుడు సురవరం  హైదరాబాదు రాష్ట్రంలోని వనపర్తి మొదటి ఎమ్మెల్యేగా గెలిచినప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి .తెలంగాణ రాజకీయ చైతన్య దీపిక అన్నారు. ఈ కార్యక్రమంలో కవిపండితుడు బూరోజుగిరి రాజాచారి, కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటినరసింహ శర్మ, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కావలి బాలస్వామి నాయుడు, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య, కౌన్సిలర్ నాగన్న యాదవ్, వనపర్తి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దేగల కృష్ణయ్య, రెడ్డి సేవా సంఘం నాయకులు కృపాకర్ రెడ్డి, రఘునాథ రెడ్డి, ఆర్టీసీ కార్మికులు సాయన్న, సూర్యనారాయణ చారి, రాములు, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాఘూలను ఐక్యతపరిచి పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



**పానగల్ (మేజర్ న్యూస్ ):** గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాసంఘాలను ఐక్యత పరిధిస్తూ పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలని సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రేమద్దుల సిపిఎం పార్టీ కార్యాలయంలో రెండు రోజులపాటు జరగనున్న సిపిఎం పార్టీ శిక్షణ తరగతులకు నాయకులు మీరం వెంకటేశ్వర్లు తో కలిసి పాల్గొని శిక్షణ తరగతులను ఉద్దేశించి మాట్లాడారు. పేద ప్రజలకు కనీస అవసరాలు నోచుకోలేని స్థితిలో ఉన్నారని వారికి కావలసిన కూడు గుడ్డ విద్య వైద్యం మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం సిపిఎం పార్టీతోనే సాధ్యమని నాయకులు కార్యకర్తలకు ఆయన వివరించారు. అనంతరం పార్టీ నిర్మాణం, ప్రజా సంఘాల నిర్మాణం అంశాలపై రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, పుట్ట ఆంజనేయులులు పార్టీ నాయకులు కార్యకర్తలకు శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏం బాల్య నాయక్, సిపిఎం మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, ఎం. వెంకటయ్య, ఎస్ వెంకటయ్య, భాస్కర్, నిరంజన్. కోదండ రాములు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి మేఘన్న చేయూత



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని శేరుపల్లె గ్రామానికి చెందిన ఎరుకలి పాపన్న నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది. దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చవలసిందిగా ఎంఎల్ఏ మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గట్టు మరియు పెంటయ్య చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, నాగసానిపల్లె కాంగ్రెస్ నాయకులు చిన్న గోవింద్, శేరుపల్లె కాంగ్రెస్ నాయకులు గట్టు,పెంటయ్య, కందానూల్ కురుమయ్య, గోవిందు, ఈశ్వరయ్య, బాలయ్య మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## రెండు కార్లు ఢీకొని పలువురికి గాయాలు



**గండీడ్ మేజర్ న్యూస్:** రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని పలువురికి గాయాలైన ఘటన గండీడ్ మండలం అంచన్ పల్లి సమీపంలో చోటుచేసుకుంది. మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గండీడ్ ఎంపీడీవో కార్యాలయానికి పని నిమిత్తం వెళ్తున్న మహమ్మదాబాద్ మండల పంచాయతీ కార్యదర్శుల కారుకి తాండూర్ నుండి మహబూబ్నగర్ కి వెళ్తున్న కారు డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంతో వెళ్తూ ఢీకొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి మహమ్మదాబాద్ పంచాయతీ కార్యదర్శి దరఖాస్తు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి : ఎంటీఓ. ఆర్ఎస్ఐ శివ శంకర్



**నారాయణపేటటౌన్, మేజర్న్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ ఎంటీఓ. ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనానికి ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

## 2009-2010 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన



**నవాబుపేట మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని కొల్లూరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2009 -2010బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 14ఏళ్ల తర్వాత ఒకరికొకరు కలుసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పూర్వ విద్యార్థులతో కలిసి జ్ఞాపికలను అందజేసి.గురువులు రవిశంకర్, వాసుదేవ రెడ్డి, లక్ష్మణ్, సత్యనారాయణ రెడ్డి పిటీ, హెచ్ఎం రాజు నాయక్ ,విజయ భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ పిటీ, షరీఫ్, దశరథం, జనార్ధన్, సురేష్, విజయ్ కుమార్, గోవింద్, జనార్ధన్, మాధవిలత, వినోద, చంద్రకళ, ఉష రాణి, సత్యవాణి, రేవతి, ఉపాధ్యాయులకు శాలువలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రసంగించారు. తల్లిదండ్రులను గౌరవించాలని వృద్ధా ఆశ్రమంలో వారిని చేర్పించకూడదని తల్లిదండ్రులను ప్రేమగా చూడాలని వారు సూచించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి యాదగిరి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఆ రోజు విద్యను బోధించినందుకు ఈరోజు మేము ఉన్నత స్థానంలో ఉన్నాము. ప్రతి ఒక్క విద్యార్థి చెట్లను పెంచాలని సూచించారు 14 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థుల మొఖంలో ఆనందం సంతోషమనే వెలుగులు కనిపించాయి,ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో ముందంజలో మక్తల్ భీమా క్లబ్

### - ప్రశంసించిన లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ భీమా సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టడ్ ప్రశంసించారు. లయన్స్ క్లబ్ మక్తల్ భీమా అధ్యక్షుడు అంబాదాస్ రావు ఆహ్వానం పలుకగా.. మంగళవారం మక్తల్ క్లబ్ విజిట్ సందర్భంగా రికార్డులను గవర్నర్ పరిశీలించారు. 2023-2024 ఏడాదికి సంబంధించి మక్తల్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో సభ్యుల హాజరు శాతం గురించి తెలుసుకున్నారు. మక్తల్ క్లబ్ పరిధిలో ప్రతి నెలా క్రమం తప్పకుండా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు సుమారు 1000 మంది వరకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, సుమారు 300 మంది వరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. లయన్స్ క్లబ్ క్యాలెండర్ ఇవెంట్లతోపాటు...ఇతర కార్యక్రమాలు సైతం చేపట్టామని తెలిపారు. అనంతరం గవర్నర్ హరినారాయణ్ భట్టడ్, ఆత్మారాం హెడ్కే ను అధ్యక్షుడు అంబాదాస్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు . కార్యక్రమంలో సెక్రటరీ మఠం వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, డీవీ చారి, సూగురు జైపాల్ రెడ్డి, నాగరాజ్, సత్యాంజనేయులు, నరేందర్, సిద్దలింగప్ప , కట్టా వెంకటేష్, శరణప్ప, రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్ట భూమిలో అక్రమ పార్కు నిర్మాణం...

**- మున్సిపాలిటీ అధికారులపై కలెక్టర్ కి ఫిర్యాదు..**

**- ఎన్నిసార్లు పిర్యాదు చేసిన మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదంటూ బాధితులు ఆరోపణ...**

**- తమను న్యాయం జరగకుంటే - ఆత్మహత్యే శరణ్యం అంటూ ఆవేదన**



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** నారాయణపేట పట్టణం, అశోక్ నగర్ కాలానికి చెందిన వారధి కిష్టమ్మ మంగళవారం మున్సిపాలిటీ అధికారులు తన పొలంలో అక్రమంగా పార్కు నిర్మిస్తున్నారంటూ కలెక్టర్ కి మున్సిపల్ అధికారులపై ఫిర్యాదు చేయడం జరిగింది. నారాయణపేట పట్టణంలో సర్వే నెంబర్ 468అ /ఆ /1 పళ్ళ బుర్జు శివార్ లో వారధి యకమ్మ అలియాస్ యాంకమ్మ భర్త హన్మంతు కు 7-11 ఎకరాల భూమి కలదని, అందులో కొంత భూమి కమలాకర్ నాగురావు 1.30 ఎకరాలు, అరవింద్ ఆత్మరావు కు 1.00 ఎకరం, విశ్వనాథ్ తండ్రి ఉమ్మన్న కు 17 గుంటలు, చంద్రకాంత్ తండ్రి కృష్ణ సాగ్రీ కి 17గుంటలు, జనార్ధన్ రావు తండ్రి మల్లిరావు కు 25 గుంటలు ఇలా, మొత్తం నాలుగు ఎకరాలు అమ్ముకోవడం జరిగిందని. మిగిలింది మూడు ఎకరాల ఒక్క గుంట ప్రస్తుతం కిష్టమ్మ అత్త అయినటువంటి వారధి యకమ్మ పేరున ఓల్డ్ ఆర్ఓఆర్, న్యూ ఆర్ఒఆర్, ఖాస్ర పహాణిలో, ఆన్లైన్లో కూడా తన అత్త పేరు పైన చూపిస్తున్న, అవేవీ లెక్కచేయకుండా మున్సిపాలిటీ అధికారులు అక్రమంగా దౌర్జన్యంగా అక్కడ పార్క్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆరోపణ చేశారు. అక్రమంగా నిర్మిస్తున్న పార్కుపై అన్ని ఆధారాలతో మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన పార్కు నిర్మాణం పనులు ఆపాలని చెప్పినా అవే వినకుండా పెడచెవిన పెడుతూ మున్సిపల్ అధికారులు తమ పొలంలో దౌర్జన్యంగా పార్క్ నిర్మాణం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు, తన కొడుకు ఒకరు చనిపోయారు, ఇంకో కొడుకు లివర్ మార్పిడి చికిత్స జరిగిందని, అందుకు 40 లక్షలు ఖర్చు అయినది. నా కుటుంబం ఆర్థిక యిబ్బందుల్లో ఉంది, నా కుమారుని ముగ్గురు ఆడపిల్లలే, మా కుటుంబానికి అన్ని యిబ్బందులే అంటూ కన్నీరు మున్నీరు అయింది. మాకు ఉన్న ఒకే ఒక్క ఆస్థి మా పొలం, అందులో మున్సిపల్ అధికారులు అక్రమంగా, దౌర్జన్యంగాపార్క్ నిర్మాణం చేస్తున్నారని, అట్టిపార్క్ నిర్మాణం అపి మాకుటుంబంకి న్యాయంచెయ్యాలి అనివారధి కిష్టమ్మ కలెక్టర్కి ఫిర్యాదుచేస్తూ వేడుకున్నారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్

### - జయంతి సందర్భంగా ఘనంగా నివాళి



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు నందమూరి తారక రామారావు అని మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాయికాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా మఖ్తల్ పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. చిత్ర రంగంలో ఎనలేని సేవలు చేసిన ఎన్టీఆర్... రాజకీయ రంగంలోనూ రాణించి, రూపాయికే కిలో బియ్యం పథకం తీసుకు వచ్చి పేదవారి కడుపు నింపారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిన గొప్ప నేత ఎన్టీఆర్ అన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు ఆయన ఖ్యాతి చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో టీటీడీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా షేక్ హాజీ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా షేక్ హాజీ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. మంగళవారం పట్టణంలో ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన హాజీ ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారి అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ ఆదిరెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జక్కా చంద్రమోహన్ అభినందించారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు డి. శ్రీనివాసులు, సభ్యులు వెంకటయ్య, రాములు 200 మంది ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాహితీ కిరీటం సురవరం

### - బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వజ్రాల రమేష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బహు భాషా కోవిదుడు గోల్కొండ కవుల సంచిక వ్యూహకర్త, తెలంగాణ సాహితీ కిరీటం సురవరం ప్రతాపరెడ్డి అని బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వజ్రాల రమేష్ పేర్కొన్నారు. మంగళవారం సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో సురవరం ప్రతాపరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వజ్రాల రమేష్ మాట్లాడుతూ... తెలంగాణ స్ఫూర్తిని రగిలించిన తేజోమూర్తి గోల్కొండ కవుల సంచిక ముద్రించి తెలంగాణ కవుల ఆత్మ గౌరవాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లిన యోధుడు, పత్రికా సంపాదకుడు, రచయిత, కవి ,పరిశోధకుడు, అనువాదకుడు, స్వాతంత్ర సమరయోధుడు, న్యాయవాది, అనువాదకుడు సురవరం ప్రతాపరెడ్డి ఆయన అన్నారు.

## భూ వివాదంలో వ్యక్తి పై దాడి కేసు నమోదు

**లింగాల, మేజర్ న్యూస్ :** భూ వివాదంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి పై దాడి చేసిన ఘటన అంబటిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం అంబటిపల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం, శ్రీనులు ఆదే గ్రామానికి చెందిన రాములు పై దాడి కి పాల్పడ్డారు. ఈ ఘటనలో తీవ్రా గాయాలైన రాములు ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాల మధ్య చాలా రొజుల నుంచి భూ వివాదం జరుగుతుంది. ఆదే క్రమంలో మంగళవారం మాటామాటా పెరిగి దాడికి పూనుకున్నారు. బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు శ్రీను, శ్రీశైలం పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## జూన్ 4న కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్





నారాయణపేట మేజర్, న్యూస్: పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు సకల ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ కట్టు దిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవిఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ నిర్వహించే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు సరిపడ త్రాగునీరు, భోజన వసతి కల్పించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద స్పీడ్ తో కూడీన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తీసుకొని వెళ్లడానికి వీలులేదని తేల్చి చెప్పారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జి గా నియమించాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు తెలిపారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారులు రాణి, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి జయంతి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాజు ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన సురవరం ప్రతాపరెడ్డి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సురవరం ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి పత్రికా సంపాదకుడిగా, పరిశోధకుడిగా, పండితుడిగా, రచయితగా, ఉద్యమకారుడిగా బహుముఖ ప్రతిభావంతుడిగా, తెలంగాణ సమాజాన్ని జాగృత పరిచిన మహానుభావుడు అని కొనియాడారు. తెలంగాణలో కవులు లేరు అనేమాటకు సమాధానం చెప్తు 354 మంది కవులను గూర్చి "గోల్కొండ కవుల" సంచికలో తెలిపారన్నారు. ఈ కార్యక్రమానికి దోస్త్ కో-ఆర్డినేటర్ హరిబాబు, తెలుగు విభాగ అధిపతి నాగభుషణం, పిజి కళాశాల సహాయ ఆచార్యులు మంగళగిరి శ్రీనివాసులు, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, శ్వేత, కవిత, అనంత కుమార్, పెద్ద వెంకటేష్, నారాయణ, గోపాల్, నాగరాజు, డా" గణిత తదితర అధ్యాపకులు పాలన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి

### - తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి



**పాలమూరు మేజర్న్యూస్:** తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి అని వక్తలు ప్రశంసించారు. పాలమూరు సాహితి ఆధ్వర్యంలో తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాళోజీ హాల్ లో జరిగిన " బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి" గ్రంథావిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి పాల్గొని మాట్లాడారు. పాలమూరు జిల్లాలో పరిశోధనరంగంలో విశేష కృషి చేసిన సురవరం తెలుగు సాహిత్యంలో అగ్రగణ్యుడని కొనియాడారు. ఎంతో విలువైన సాహిత్యాన్ని సమాజానికి అందించిన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. మొదటి సార్వత్రిక ఎన్నికలలో వనపర్తి జిల్లా నుంచి మొదటి శాసన సభ సభ్యుడిగా ఎన్నికైన సురవరం పరిశోధనరంగంలో విశేష కృషి చేశారని కొనియాడారు. జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సురవరం సాహిత్యాన్ని అందరూ చదవాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ డాక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, ప్రముఖ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి, గ్రంథ సంపాదకులు డాక్టర్ గంటా జలంధర్ రెడ్డి,సంస్థ అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్,తెలంగాణ సంగీత నాటక అకాడమి తొలి చైర్మన్ బాద్మి శివకుమార్, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ యువనేత ఏ.పీ. మిథున్ రెడ్డి, లుంబిని పాఠశాల డైరెక్టర్ కె.లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి బోనాలు





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మంగళవారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి ముందుగా మాజీ సర్పంచ్ ఇంటి నుంచి బోనం బయలుదేరింది అనంతరం మిగతా గడపల నుంచి నైవేద్యాన్ని వండి ప్రత్యేకంగా అలంకరించిన బోనంకుండ తో బోనాల ఊరేగింపు ప్రారంభమైంది శివశక్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు యువకుల మధ్య బోనాలు ఆలయం వరకు ఘనంగా నిర్వహించారు గ్రామస్తులందరినీ చల్లగా సుఖసంతోషాలతో చూడాలని మహిళలు ఈదమ్మ తల్లికి బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. బోనాలతో గ్రామంలో పండుగ నెలకొంది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్
- ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యూయేషన్ తప్పుల పై విచారణ జరిపించాలి
- తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులకు ఇంటర్ బోర్డ్ న్యాయం చేయాలి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మే 28) : ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం, ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా విచిత్రంగా ఉందని, విద్యార్థులు తమకు ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వస్తాయో ముందే పరీక్ష రాశాక ఊహించుకుంటారని అన్నారు. ఫలితాల అనంతరం విద్యార్థులు మార్కులు చూసి షాక్ కి గురయ్యారని, రివాల్యుయేషన్, రీకౌంటింగ్ తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యువేషన్ చేసిన వారి తప్పులు బయటపడ్డాయన్నారు. పేపర్ వాల్యుయేషన్ లో ఇష్టానుసారంగా పేపర్లు దిద్దారని, వచ్చిన మార్కులు ఒకటైతే ఆన్లైన్లో ఇంకో రకంగా మార్కులు వేశారన్నారు.ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ,పేపర్ వాల్యుయేషన్ ను ప్రైవేట్ కళాశాల, ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు చేస్తారని తెలిపారు. సప్లమెంటు పరీక్షల తేదీని పొడిగించి రీకౌంటింగ్, రివాల్యుయేషన్ మాత్రం పొడిగించలేదని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులు రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఫీజులు కట్టే పరిస్థితి లేదన్నారు. తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులందరికీ వెంటనే ఇంటర్ బోర్డు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడిస్తామని శివకుమార్ హెచ్చరించారు.

## నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**– మాడ్గుల మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్**





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 28): వానాకాలం పంటల సాగు ఆరంభమవుతున్న ప్రస్తుత తరుణంలో నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ కోరారు. గడిచిన పదేండ్లలో కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులు, డీలర్లపై పిడి యాక్టు నమోదుచేసి జైలుకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం జర్పులతాండ, పల్గుతాండలలో మంగళవారం మండల వ్యవసాయశాఖ అధికారి గౌతమ్‌ల సూచనల మేరకు ఏఇఓ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలులో రైతుల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ హాజరై మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అరికట్టి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అనంతరం ఏఇఓ రాజేష్‌నాయక్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో లూజుగా ఉన్న సంచుల్లోని విత్తనాలు కొనవద్దని తెలిపారు. వ్యవసాయశాఖచే అనుమతి పొందిన ఆధీకృత డీలర్ల వద్దనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసి విధిగా రశీదులు పొందాలని సూచించారు. అంతేగాకుండ కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదును పంటకాలం పూర్తయ్యేవరకు భద్రపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్‌నాయక్, నాయకులు జర్పుల రవినాయక్, దేవుడు, జర్పులతాండ, పల్గుతాండ రైతులు , వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని గిరికొత్తపల్లి, అవురుపల్లి, జయరాంతాండ, కాట్రగానితాండలలో ఏఇఓలు జ్యోత్స్న, గోవర్ధన్, శ్వేతల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## చేవెళ్ల పార్లమెంట్‌లో విజయం కొండాదే



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 28):చేవెళ్ల ఎంపీ ఈసారి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దే అని మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం అందెల శ్రీరాములు యాదవ్ ఇచ్చిన ఆత్మీయ విందు కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు సహా ప్రజా ప్రతినిధులు బిజెపి బిజెవైఎం సహాబ్ మోర్చాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... వచ్చే ఫలితాలలో కెవిఆర్ కు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అందేలా శ్రీరాములు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, బడంగ్పేట్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి, గూడెపు ఇంద్రసేన, మాధురి వీర కర్ణ రెడ్డి, కరుణానిధి, జిల్లల అరుణ ప్రభాకర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలులో రైతులంతా జాగ్రత్తలు పాటించాలి

**– రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి**



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 28): వానాకాలం పంటల సాగు ఆరంభమవుతున్న నేటి తరుణంలో రైతులంతా విత్తనాల ఎంపిక, కొనుగోలులో తగిన జాగ్రత్తలు పాటించాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి సూచించారు. వ్యవసాయశాఖచే అనుమతి పొందిన ఆధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి విధిగా రశీదులు పొందాలని ఆమె కోరారు. మండల వ్యవసాయాధికారి గోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ మండలం చేగూర్‌లో రైతులకు విత్తనాల కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి హాజరై మాట్లాడుతూ విత్తనాలను లూజుగా ఉన్న సంచులలో కొనుగోలు చేయరాదని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి విధిగా రసీదు తీసుకోవాలని, విత్తన ప్యాకెట్, రసీదు పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తన ప్యాకెట్‌పై తయారీ తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలని రైతులను కోరారు. ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నకిలీ విత్తనాలు అమ్మితే అట్టి వారిపై ప్రభుత్వం కఠినచర్యలు చేపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారి గోపాల్, ఏఈవో రవి, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్ న్యూస్ (మే 28): తెలుగువారి ఆరాధ్య దైవం అన్న నందమూరి తారక రామారావు 101వ జయంతిని అభిమానులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. జయంతి పురస్కరించుకుని మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో మహనీయుని విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రాజకీయాలలో కొత్త ఒరవడి తెచ్చి బహుజనులకు రాజ్యాధికారం దిశగా తీసుకువచ్చిన నేత అని, కొత్తగా పార్టీ పెట్టి 9 నెలలోనే అధికారం చేజిక్కించుకొని మొట్ట మొదటిసారిగా తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థ రద్దుచేసి తెలంగాణలోని బహుజన వర్గాలకు విముక్తి కల్పించిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. ఆ రోజుల్లో తినడానికి తిండి లేని సమయంలో రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి అన్నార్తుల ఆకలి తీర్చిన మహానుభావుడు ఇలా చెప్పుకుంటూ పోతే జనతా వస్త్రాలు, ప్రతి పల్లెలో పాఠశాలకు శాశ్వత భవనాలు, ఆడబిడ్డలకు ఆస్తి హక్కు చట్టం, పేద వాళ్లకు పక్కా ఇల్లు అందించారని పేర్కొన్నారు. ఒక ప్రాంతీయ పార్టీ నేత దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలను నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి కమిటీకి చైర్మన్ గా వ్యవహరించి దేవగౌడను ప్రధానమంత్రి చేసిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి సత్తయ్య, ఇంద్రకంటి రవీందర్ గౌడ్, బాల్రాజ్, పెద్ద రామయ్య,, బిక్షపతి గౌడ్, చంటి గౌడ్, జంగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (మే 28)ః నటసార్వభౌమ, ప్రజా నాయకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని చిత్రపురి కాలనీలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందమూరి మోహన్‌కృష్ణ, నందమూరి మోహనరూపా, దాము, ప్రసన్నకుమర్, తమ్మారెడ్డి భరద్వాజ విచ్చేసి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఎన్‌టిఆర్ లాంటి మహానుభావులు మళ్లీ పుట్టరని, వారి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 28 )తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఆమనగల్లు పట్టణంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కొప్పు యాదయ్య, రాష్ట్ర నాయకులు కండె సత్యం, జిల్లా యూత్ నాయకులు కండె భాస్కర్, పట్టణ అధ్యక్షుడు జగన్, బాబా, పాండు, మహేందర్ తదితరుల పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

### - గురుకుల ప్రిన్సిపల్ డైసీ అన్నునాలిని

**తెల్కపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, మరియు సిజిటి లొకేషన్ గ్రూపులో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినిలు దరఖాస్తులు చేసుకోవాలని డైసీ కళాశాల ప్రిన్సిపాల్ సునాలని మంగళవారం తెలిపారు. ప్రవేశానికి ఈనెల 31లోగా ఆన్ లైన్‌లో రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. గురుకులాలలో నాణ్యతతో కూడిన విద్య పోషక విలువలు కలిగిన భోజనం బ్రేక్ ఫాస్ట్ స్నాక్స్ ఉచిత పుస్తకాలు నోట్బుక్కులు మూడు జతల యూనిఫాం అందిస్తారని ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లాలో జూన్ 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్ష కేంద్రం విషయంలో లేదా మరేదైనా సందేహాలు నివృతి కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ 08545-233525 సేవలు పరీక్ష ముందు రోజు తేది 08-06-2024 నాడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరిగి 09-06-2024 నాడు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థులకు పరీక్ష కేంద్రం వివరాలు లేదా మరేదైనా సందేహాలు నివృతి కోసం అభ్యర్థులు హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

## నాటు సారా అమ్మితే కఠిన చర్యలు

### - కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి



**చారకొండ: మేజర్ న్యూస్ :** నాటుసార అమ్మితే కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఐ రాజశేఖర్ తో కలిసి ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి నాటుసార అమ్మకాలపై జరిగే నష్టాల గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూఆగస్టు ముప్పై ఒకటి కల్ల తెలంగాణ రాష్ట్రాన్ని సార రహిత రాష్ట్రంగా మార్చాలని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో, తండాల్లో నాటుసార అమ్మిన లేదా తయారు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని అన్నారు. పటిక, నల్ల బెల్లం అమ్మితే వారిపై పీడి యాక్టు కేసు నమోదు చేస్తామని అన్నారు. గౌడ కులస్థులు నాటుసార అమ్మితే వారి లైసన్సులను రద్దు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** మంగళవారం శ్రీరంగాపురం మండలంలో ఉపాధి హామీ పనులలో భాగంగా షేర్ పల్లి గ్రామపంచాయతీలో ఊర చెరువు పూడికతీత పనులను పరిశీలించడం జరిగినది. పనులకు 276 మంది ఉపాధి హామీ కూలీలు పనికి రావడం జరిగినది. వీరందరికీ కొలతల ప్రకారం పని చేసినచో 300 రూపాయలు వేతనం వస్తుందని, ఉపాధి హామీ పనికి వచ్చే ప్రతి ఒక్కరు ఉదయం 7 గంటలలోపు పని లో చేరాలని ఎంపీడీవో రవీంద్ర కూలీలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర మరియు పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఈసీ సుజిత్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ సురేందర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# అయిజలో రికార్డ్ స్థాయిలో రక్తదానం

## - రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు







**ఐజ మేజర్‌న్యూస్:** అయిజ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం టిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కీర్తిశేషులు పులకుర్తి ఉత్తనూర్ తిరుమల్ రెడ్డి 60వ, జయంతి సందర్భంగా మాజీ సింగిల్ విండో ఛైర్మన్ సంకాపురం రాముడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి టిఆర్ఎస్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వయంగా రక్తదానం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయవాడ మాట్లాడుతూ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ఉత్తరవర్ తిరుమల్ రెడ్డి చేసిన సేవలు ఈ రక్తదాన శిబిరం ఇంత పెద్ద ఎత్తున కావడం ఒక నిదర్శనం అని పేర్కొన్నారు. అనంతరం సంకాపురం రాముని మాట్లాడుతూ మా గురువు జన్మదిన శుభసందర్భంగా రక్తదానం శివారం చేయడం ఆయన అడుగుజాడల్లో నడిచినట్టేనని భావిస్తున్నాను అని అన్నారు ఆయన అడుగుజాడల్లో నడవడమే మా లక్ష్యం అని అన్నారు. మహబూబ్ నగర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు - 120 యూనిట్లు, గద్వాల ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో - 120 యూనిట్లు రక్తం సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన తిరుమల్‌రెడ్డి అభిమానులు, జడ్పిటిసి, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, %దీ=హా% పార్టీ కార్యకర్తలు, రాముడన్న సైన్యం సభ్యులు, రాముడన్న అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేసినందుకు వారందరికీ పేరు, పేరున సంకాపురం రాముడు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి

## - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చే పేరు సురవరం ప్రతాపరెడ్డి అని, పత్రికా సంపాదకుడుగా, పరిశోధకుడుగా, పండితుడుగా, రచయితగా, ప్రేరకుడుగా, క్రియాశీల ఉద్యమకారుడుగా బహుముఖాలుగా సాగిన ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. స్థానిక చరిత్రల గురించి, స్థానిక ప్రజల కడగండ్ల గురించి అతను పడిన నిరంతర తపనకు ప్రతి అక్షరం ఒక ప్రత్యక్ష సాక్ష్యం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రతాపరెడ్డి పార్కులోని సురవరం ప్రతాపరెడ్డి విగ్రహానికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నైజాం నిరంకుశ పాలనలో, తెలుగు వారి అణచివేతను వ్యతిరేకిస్తూ సురవరం ప్రజలను చైతన్యవంతం చేసేందుకు, తెలుగు భాషా సంస్కృతుల వికాసానికి ఎనలేని కృషిచేశాడని ఆయన తెలిపారు. జీవిత చివరి దశలో రాజకీయాలలో కూడా ప్రవేశించి వనపర్తి శాసనసభ నియోజకవర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడని, తెలుగుజాతికి వారు చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం కూడా స్థానం పొందిందని ఆయన తెలిపారు. 1955లోనే ఆంధ్రుల సాంఘిక చరిత్ర రచనకు గాను "కేంద్ర సాహిత్య అకాడమి" అవార్డు గ్రహీత కావడం మనకు గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు గట్టు యాదవ్,బి. లక్ష్మయ్య, కురుమూర్తి యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి , నందిమల్ల అశోక్ , కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, రవి ప్రకాష్ రెడ్డి, జాత్రునాయక్, గంధం పరంజ్యోతి, నాగమోని నాగమ్మ, మహేశ్వర్ రెడ్డి, స్టార్ రహీమ్, నందిమల్ల రమేష్, సూర్యవంశం గిరి , సయ్యద్, జమీల్, మహేశ్వర్ రెడ్డి, బలరాం , స్వరాజ్యం , చిట్యాల రాము, యుగంధర్ రెడ్డి, సురేష్ పునగంటి ఇమ్రాన్, జాణంపేట శ్రీను, ఇన్వర్టర్ పాషా, ఆరీఫ్, ప్రేమ్ కుమార్, వజ్రాల సాయిబాబా, వహీద్, చందాపూర్ కురుమూర్తి, గోపాల్ నాయక్, బాబు నాయక్, లోకాజి, మోహన్ యాదవ్, ప్రేమ్ కుమార్, ఖాదర్ పాషా , తియాజ్, ఆటో యూనియన్ నాయకులు యాదయ్య, అశోక్, గుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం



**లింగాల, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగులు సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సి గురుకులాల మహబూబ్ నగర్ తూర్పు ప్రాంతీయ సమన్వయకర్త వనజ ప్రకటన విడుదల చేసినట్లు లింగాల ప్రిన్సిపాల్ బాలస్వామి తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని, ఆన్లైన్లో 100 రూపాయల ఫీజు చెల్లించి పూర్తి వివరాలతో ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లాలో బాలురకు లింగాల, అచ్చంపేట, బిజినపల్లి, పెద్దకొత్తపల్లి బాలికలకు మన్ననూరు, వంగూరు, తెలకపల్లి, వెల్దండ, కొల్లాపూర్ కళాశాలలో వనపర్తి జిల్లాలో బాలురకు వీపనగండ్ల బాలికలకు కొత్తకోట, గోపాల్ పేట, పెద్దమందడి కళాశాలలో ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపిసి గ్రూపులతో పాటు వృత్తి విద్య కోర్సులు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పేదర, ఉప్పునుంతల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456